



# ఆరవ భాగము

"వాళ్ళొచ్చేశారా?" అంది డెల్లా భయంగా నన్నానుకుంటూ.

"భయపడకు. వాళ్లు క్రిందున్నారు. మనం పైనున్నాం" అన్నాను.

"ఫైరింగ్ ఆరంభించారా?" అంది డెల్లా మళ్ళీ.

నేను వేళ్ళతో ప్రక్కనే వున్న విరాట నొక్కాను. గుండ్లు వర్షంలా మెరిశాయి. ప్రక్కకు వంగి చూశాను. క్రిందున్న సైనికుల్లో ఇద్దరు ముగ్గురు కూలిపోయారు.

బాగా పైకెక్కి వెళ్ళి వెనుక్కి దిగి చూశాను. ఎక్కడా విమానాల జాడ కనుపించలేదు. అంటే నా ముష్కల్ని వెంటాడే సాహసం లేదని నిశ్చయించుకున్నాను.

"మన ప్లాను పారింది" అన్నాను సంతోషంగా.

"అప్పుడే ఏమయింది" అంది డెల్లా.

"ఇంకా వాళ్లు మనల్ని పట్టుకునేందుకు రాగలర

అనుకుంటున్నావా? ఇటీజ్ ఇంపాజిబుల్!" అన్నాను ధైర్యంగా.

"ఈ దీవినిండా ఇసుకవుంది. విమానాలు దిగేందుకు వీల్లేదు. సముద్రంలో వాళ్ళేదన్నా పెద్ద నౌకను నిలిపి వుంటారు. విమానాలు దిగటం, లేవటం అక్కడ్నుంచే జరుగుతుండాలి. అందుకే వాళ్లు హెలికాప్టర్ పెట్టుకొన్నారు" అంది డెల్లా.

నా కటువంటి ఆలోచన రానేలేదు. ఆమె మాటల్లో నిజం వుంది.

విమానమేదన్నా మమ్మల్ని వెంటాడితే దాన్ని ఎలా తప్పించుకోవాలో ఆలోచించసాగాను. హెలికాప్టర్‌ను సముద్రంవైపు పోనిచ్చాను.

అంతలో రివ్వుమంటూ సముద్రంలోంచి పెద్ద విమానం ఒకటి పైకి లేచింది.

"అదుగో చూడు!" అంది డెల్లా.

చూశాను. దాని వింగ్స్‌కు గన్స్ వున్నాయి. అది మిలటరీ ప్లేన్. దానిక్రింద ప్రయాణం చెయ్యడం ప్రమాదకరం. ఒక్క దెబ్బ తగిలిందంటే మా హెలికాప్టర్ ముక్కలు ముక్కలయిపోవాల్సిందే.

హెలికాప్టర్ సముద్రం మధ్యకు వచ్చేసింది. విమానం మా చుట్టూ రౌండ్స్ కొడుతూంది. తుపాకులు పేలుతున్నాయి. చెవులదద్దరిల్లేలా మ్రోగుతున్నాయి. ప్రాణాల పైని ఆశలు వదులుకున్నాం.

నీళ్ళకు బాగా దగ్గరగా తీసుకెళ్ళాను హెలికాప్టర్‌ను.

విమానం ఎంత ప్రయత్నించినా అంత క్రిందకు రావడం సాధ్యపడటంలేదు. మమ్మల్ని దాటుకుని బాగా ముందుకు వెళ్ళిపోయింది. కనుపించటం మానేసింది కూడా.

"విమానం వెళ్ళిపోయినట్లుంది" అన్నాను డెల్లాతో.

"కాదు! బాంబ్ వేసేందుకు దూరంనుంచి హైట్ తగ్గించుకుంటూ స్పీడుగా వస్తుంది. మన నెత్తిన బాంబ్ వేసి మళ్ళీ హైట్ గెయిన్ చేసుకుని పోతుంది" అంది డెల్లా.

"మనం కొంత ప్రక్కకుపోతే తప్పించుకోవచ్చను కుంటాను" అంటూ ఎడంవేపుకు నడిచాను. ఐదారుగజాలు పోయేలోగానే డేగలా ఆకాశంలోంచి రివ్వున వచ్చింది విమానం. నీళ్ళను తాకినట్లుగా క్రిందకు దిగింది. వెంటనే పైకిలేచి స్పీడుగా వెళ్ళిపోయింది. అది వదిలిన బాంబు సముద్రంలో పడి ఢామ్మని ప్రేలింది.

"ఆ ప్రేలుడికి సముద్రంలోని మా హెలికాప్టర్ క్రింది భాగం అల్లకల్లోలమైపోయింది. నీటి తెరలు అరవై అడుగుల ఎత్తుకు లేచాయి. హెలికాప్టర్ క్రింది భాగం తడిసిపోయింది కూడా.

"కొద్దిలో తప్పింది వాళ్ళ గురి. లేకుంటే మనం ఈ పాటికి హతమయ్యేవాళ్ళం" అంది.

"డోన్ట్ వర్రీ!" అన్నాను వెనక్కి మళ్ళా విమానంకేసి చూస్తూ.

అంతలోగా డెల్లా నన్ను తట్టి మాకు ఫర్లాంగు దూరంలో సముద్రంమీద తేలుతున్న పొడవుపాటి,గుండ్రటి వస్తువును చూపించి "ఏమిటది. మనవైపు వస్తోంది" అంది.

నేనూ చూశాను. గుండె గతుక్కుమంది.

అది సబ్ మెరైన్. అంటే శత్రువులు సముద్రంలోని వాళ్ళ సబ్ మెరీన్‌లను కూడా హెచ్చరించి రంగంలోకి దింపారని అర్థం చేసుకున్నాను.

క్రిందనుండీ, పైనుండీ బాంబుల వర్షం కురిపిస్తే, మేము తట్టుకోవడం కష్టం. బ్రతికి బయటపడే అవకాశాలు సన్నగిల్లుతున్నట్లయింది. దాంతో ఆశకూడా నీరసించింది,

"అదేంటో తెలీదా?" అడిగింది డెల్లా.

"తెలుసు! సబ్ మెరైన్" అన్నాను.

నా మాట వినగానే నీరుగారిపోయింది.

డెల్లా భుజంపైన చెయ్యివేసి ధైర్యం చెప్పాను.

ఏదో ఒకదాన్ని పేల్చివేయగలిగితే మేము తప్పించుకోగలం. సబ్ మెరైన్ పై కాల్పులు జరిపి ప్రయోజనం పెద్దగా వుండదనిపించింది. వాళ్లు సులభంగా నీళ్ళలోకి వెళ్ళిపోగలరు. అందువల్ల పైన మమ్మల్ని నేటాడే విమానాన్ని కాల్చేందుకు ప్రయత్నించాలనుకున్నాను.

డెల్లాను స్టీరింగ్ ముందుకు రమ్మన్నాను. నేను గన్ తీసుకొని ఆకాశంలోకి ఎక్కుపెట్టాను.

టెలిస్కోపిక్ వ్యూలో గురిచూడసాగాను. ఆ వెనుక వేపునుండి రావడం గమనించాను. దాని రేంజినుండి ప్రక్కకు తప్పించాను హెలికాప్టర్ను.

విమానం నీళ్ళబారుగా రాసాగింది. బాగా దగ్గరకు రానిచ్చి, ట్రిగ్గర్ నొక్కాను.

గుళ్ళవర్షం కురిసింది. కుడివేపు రెక్కకు గుండు తగిలినట్లుంది. భగ్గున మంట లొచ్చాయి విమానంలోని ఆ భాగంలో. బహుశా గాసోలిన్ ఆ వైపే వుండివుండాలి.

మా కళ్ళముందే విమానం ఆకాశంలో మండిపోయింది. నిలువునా సముద్రంలో కూలిపోయింది. వడివడిగా గేర్లు మార్చి ఆకాశం పైకిలేపాము హెలికాప్టర్ను.

"అమ్మయ్య! విమానం పీడవదిలింది!" అంది డెల్లా.

"రియల్లీ లక్కీ! లేకుంటే ఈ గన్తో విమానాన్ని కాల్చడం సాధ్యమా?" అన్నాను నేను సాధించినది నాకే విచిత్రంగా తోచింది.

సబ్ మెరైన్ నీళ్ళపైన తేలుతూంది. అందులోవున్న వాళ్ళకు మేము అందం. క్రిందకుచూచి నవ్వుకున్నాం.

స్పీడు హెచ్చించింది డెల్లా. నేను వెళ్ళి ప్రక్కనే కూర్చుని ఫ్యుయల్ చెక్ చేశాను. ఎంతోలేదు. గుడ్లు తేల వేశాను.

"డెల్లా! ఫ్యుయల్ ఎక్కువగాలేదు. అదయిపోయే లోగా మనం ఏదో ఒక దీవికి చేరాలి!" అన్నాను.

"అవును! నేను కూడా గమనించాను" అంది డెల్లా.

"మరో యాభై మైళ్ళు వస్తుందేమో కదూ!" అడిగాను నేను.

"ఇంకా కొద్దిగా ఎక్కువ దూరమే పోగలం. కానీ ఈలోగా ఏదైనా దీవి తగులుతుందంటావా?"

"తగలొచ్చు. మనం ఇందాక తప్పించుకున్నది చిన్న దీవి. అలాంటి దీవులు బహుశా చాలా వుండివుంటాయి ఇక్కడ. నేను క్రిందవేపు గమనిస్తూ వుంటాను. నువ్వు నడుపుతూండు" అని సిగరెట్ తీసి వెలిగించుకున్నాను.

"మరో విమానమేదీ రాదంటావా?" అడిగింది డెల్లా.

"చెప్పలేము" అన్నాను.

ఆ విమానం కూలిపోయిన విషయం వాళ్ళకు తెలి పేందుకు క్రింద సబ్ మెరైన్‌లో వాళ్ళ మనుషులున్నారు. ఈపాటికి వాళ్ళకు తెలిసే వుండాలి. మరో విమానం వుంటే ఇంతసేపు ఆగరు. వెంటనే వచ్చేవాళ్లు. అంటే వాళ్ళదగ్గర మరో విమానం లేదనుకోవాలి.

మా హెలికాప్టర్ సముద్రంపైన ప్రయాణం చేస్తూనే వుంది. అప్పటికి దాదాపు రెండు గంటలయింది మేము బయలుదేరి. రాత్రి వేళయినా వెన్నెల కావటంవల్ల ఆ వెలుగు నీళ్ళపై పడి రిఫ్లెక్టయి పట్టపగలులా కనుపించ సాగింది. అందువల్లే విమానాన్ని కాల్చేందుకు, సబ్ మెరైన్‌ను గుర్తుపట్టేందుకు నాకు వీలయింది.

"రాజ్! అవేంటి? ఆ దూరంగా కనిపించేవి చూడు"

అంది డెల్లా చెయ్యి పెట్టి చూపిస్తూ.

నేను చూశాను. పొడుగ్గా ఎదిగిన చెట్లని. ఆకాశంలోకి చొచ్చుకొని వచ్చాయి. నా గుండె కుదుటబడింది.

"అవి చెట్లు లాగున్నాయి. అదేదో చిన్న దీవయి వుంటుంది. మనం అక్కడ దిగేద్దాం. ఇందులో ఫ్యూయల్ కూడా అయిపోవచ్చింది" అన్నాను. మేమున్న చోటుకు ఆ దీవి రెండు మూడు మైళ్ళుంటుంది.

"ఇక్కడేం ఆపదలు ఎదురవుతాయో? అసలు మనుషులున్నారో లేదో?" అంది డెల్లా.

"చూద్దాం! మనదగ్గర చెరో తుపాకీ వుంచుకుందాం. ఎందుకయినా పనికొస్తుంది" అన్నాను.

పదినిముషాల్లో, చిన్న కొండలాంటి ఎత్తైన విశాలమైన ప్రదేశంలో హెలికాప్టర్‌ను దించింది డెల్లా.

మేము దిగిన ప్రదేశం చుట్టూ అంతకుముందు మేము గమనించిన పొడవుపాటి చెట్లు దట్టంగా పెరిగివున్నాయి. గాలికి మొదళ్ళతో సహా కదలిపోతూ 'జుయ్యి'మని శబ్దంచేస్తూ ఊగుతున్నాయి. నకరకాల ధ్వనులు చెవులు గింగుర్లెత్తిస్తూ వినవచ్చాయి ఆ చెట్లలోనుండి. దగ్గరలో ఎక్కడా మనుషుల జాడలేదు.

డెల్లా భయపడుతున్నట్లనిపించింది. ఆమె కళ్ళలోకి చూసి ధైర్యంగా వుండమన్నట్లు సంజ్ఞ చేశాను. హెలికాప్టర్‌లోంచి సీట్లులాగి వెలుపలకు తెచ్చి పడేశాను. రెండు తుపాకులు, బ్రెడ్ ముక్కలుకూడా పట్టుకొచ్చాను. కొన్ని బ్రెడ్ ముక్కలు తిన్నాం. తెల్లారిందాకా చేసేదేమీ లేదు. ఇద్దరం పడుకున్నాం.

డెల్లా నా భుజంమీద చేతులను వేసుకొని, దగ్గరగా జరిగి నన్నానుకుని పడుకుంది. మనిషి మొత్తం నాలోనికి పోతూ౦ది, ఆమె నడుంపైన చెయ్యివేసి గట్టిగా కౌగలించు

కున్నాను. తన తలను గుండెల్లో పెట్టుకుంది. వెక్కి వెక్కి ఏడవసాగింది.

"డెల్లా!" పిలిచాను.

పలకలేదు. ఏడవటం మానలేదు. వీపుమీద తట్టాను.

మెల్లగా తలెత్తి చూసింది.

"దిగులుపడకూడదు. పరిస్థితుల్ని మనం ధైర్యంగా ఎదుర్కోవాలి. ఇలా బెంబేలుపడితే ఎలా? త్వరలోనే మనం మనదేశాలు చేరుకుంటాం" అన్నాను ధైర్యం చెపుతూ.

"మీరు మంచివాళ్లు. నన్ను ఎక్కడో దిగవిడచి పోకుండా ప్రాణంగా కాపాడుతున్నారు. చాలా థాంక్స్!" అంది డెల్లా.

"రెస్ట్ తీసుకో! తెల్లారాక యీ దీవి తిరిగి చూద్దాం!" చెప్పాను.

ఆ భయంకరం వాతావరణంలో శరీరాలు పెనవేసుకుని ఇద్దరం నిద్రలోకి ఒరిగిపోయాం. మళ్ళా మెలకువ వచ్చి కళ్లు తెరచి చూసేసరికి సూర్యుడు తెల్లగా వెలిగిపోతున్నాడు.

లేచి కూర్చున్నాను. చుట్టూ చూశాను.

నా గుండెలు గుభేలుమన్నాయి.

మేము పడుకున్న స్థలంచుట్టూ వలయాకారంలో నల్లటి, పొడవుపాటి, అడవి మనుషులు గుండ్రంగా నిలుచుని వున్నారు. మొత్తం నలభైమందిదాకా వున్నారు.

వాళ్ళ చేతుల్లో పొడవుపాటి బరిశెలున్నాయి. నడుంకు పెద్దపెద్ద ఆకులు కట్టుకుని వున్నారు. వాళ్ళ రూపాలు భయంకరంగా వున్నాయి.

డెల్లాను లేపాను. లేచి కళ్లు నులుముకుని చూసింది.

"రాజ్!" అంటూ పెద్దగా అరచి, నన్ను పెనవేసుకు పోయింది. వాళ్ళను చూచి అమితంగా భయపడిపోయింది,

వాళ్ళల్లో మెడచుట్టూ తోలుబెల్టులాంటిది తగిలించుకున్న మనిషొకడు వచ్చి నా ముందు నిలబడి, చేతిలోవున్న ఆయుధం గొంతుదగ్గర పెట్టి పైకి లేవమన్నట్టు సంజ్ఞ చేశాడు. ఏదో చెప్పాడు గూడా. వాడి మాటలు నాకర్థంకాలేదు.

లేచి నిలుచున్నాను. డెల్లానుకూడా లేవదీశాను. ఆమె పరిస్థితిని అర్థంచేసుకొని కాస్త ధైర్యం తెచ్చుకొంది. ప్రక్కనున్న తన మనుషులతో ఏదో పెద్దగా అరుస్తూ, చేతు లూపుతూ చెప్పాడు. అందరూ మాకు దగ్గరగా వచ్చారు. నా దగ్గరకొచ్చింది వాళ్ళ నాయకుడై వుంటాడనిపించింది.

డెల్లా, నేను మేము కట్టి తెచ్చుకున్న ఫుడ్ పాకెట్, తుపాకులు తీసుకున్నాం.

తుపాకులు వాళ్ళపై ప్రేల్చవచ్చుగాని, అవి ప్రేలేలోగానే వాళ్లు మమ్మల్ని హతమారుస్తారు. అందువలన అవకాశం చూసి వాటిని ఉపయోగించాలనుకున్నాను.

వాళ్ళ నాయకుడు నా చేతిలోవున్న తుపాకీ చూచి "అదేమిటని" అడిగాడు చేతులూపుతూనే.

అది చేతి కర్రని, చెప్పాను.

నా దగ్గర్నుంచి లాక్కుని అటూ ఇటూ త్రిప్పి పరిశీలించి చూశాడు. తన అనుచరుడి పైకి విసిరేశాడు. డెల్లా దగ్గరున్న తుపాకీకూడా లాక్కున్నారు. నడవమన్నారు.

నాయకుడు ముందు నడిచాడు. వెనుక నేనూ, డెల్లా, మా వెనక మిగిలిన జనం.

పొదవుపాటి చెట్లలోంచి సన్నటి కాలిబాటలున్నాయి. వాటి వెంబడే నడవసాగాం.

చెట్లకు చుట్టుకుని పాములు మెలితిరుగుతున్నాయి. ఒక్కోచోట తలలకు తగిలేలా వ్రేలాడుతున్నాయి,

నాయకుడు బరిశెతో వాట్ని నెడుతూ సాగిపోతున్నాడు.

అరగంటసేపు నడిపించారు మమ్మల్ని.

ఆ తర్వాత ఒక చిన్న పల్లెలాంటి స్థలం చేరుకున్నాం. అక్కడో ఇరవై గుడిశెలున్నాయి. కొంతమంది ఆడవాళ్లు మధ్య కూర్చుని వున్నారు. మమ్మల్ని చూడగానే అంతా ఇళ్ళలోకి పరుగెత్తి వెళ్ళిపోయారు.

"వీళ్లు మనల్ని ఏంచేస్తారు?" అడిగింది డెల్లా.

"ఏమో?" అన్నాను.

వాళ్ళ నాయకుడు అనుచరులకేదో చెప్పాడు. వాళ్లల్లో కొంతమంది ఇళ్ళ వెనుకవేపునున్న చెట్లలోకి వెళ్ళారు.

అనాగరికమైన ఈ జాతుల్ని గురించి నేను కొంత చదివివున్నాను. మనుషుల్ని చంపుకు తినడం, తమ దైవానికి నిలువునా బలి ఇవ్వడం లాంటి ఘోరమైన చేష్టలు చేస్తుంటారు.

సిగరెట్ తీసి వెలిగించాను. నా చేతిలోవున్న అగ్గిపెట్టె చూచి వాళ్ళ నాయకుడు ఏదో పెద్దగా అరచాడు. నలుగురు మనుషులు నావైపు పరుగెత్తుకొచ్చారు.

నా కర్థంగాక అయోమయంగా చూడసాగాను.

తిన్నగా వచ్చి చేతిలోవున్న అగ్గిపెట్టెను ఒకడు బరిశెతో నేలమీద పడేట్లు కొట్టాడు. అది క్రిందపడింది. నలుగురు తమ బరిశెల్తో దాన్ని దూరంగా నెట్టుకుంటూ పోయారు.

ఒకడు నేలలో చిన్న గుంట తీశాడు. మోచేతి లోతు గుంటలో అగ్గిపెట్టెను త్రోసి మట్టివేసి పూడ్చారు. కాళ్ళతో ఘట్టిగా డాన్స్ చేస్తున్నట్లు ఎగురుతూ కాసేపు తిరగారు అక్కడ.

మేము వింతగా వాళ్ళను చూస్తూ వుండిపోయాం.

ఆ నలుగురూ వచ్చి మళ్ళా తమస్థానాల్లో నిలబడ్డారు.

ఎత్తుగావున్న పెద్ద గుడిసెలోంచి మెడనిండా నత్తగుల్లలు, గవ్వలతో జేసిన దండ వేసుకున్న స్త్రీ ఒకతె వెలుపలికి వచ్చి నాయకుడి సరసన నిలుచుంది.

అక్కడున్న జనమంతా ఆ మనిషి వెలుపలికి రాగానే తలలొంచుకుని నిలబడ్డారు. ఆమె వచ్చి నాయకుడితో ఏదో అంది.

అతను మా ఇద్దర్నీ చూపెంచి ఏదో చెప్పాడు. నేను ఆమె కేసి చూశాను.

లావుగా, పొడుగ్గా వుంది. నల్లటి రూపం. కాళ్ళు మందంగా వున్నాయి. తొడలు ఒకదాన్నొకటి ఒరుసుకుని పోతూ నిగనిగలాడుతూ నగ్నంగా కనుపించాయి. ఆమె స్త్రీత్వాన్ని కప్పుతూ ఏదో పెద్ద ఆకు అడ్డుగా వుంది. నడుం పైభాగంలో ఏ విధమైన అచ్ఛాదన లేదు.

రొమ్ములు లావుగా బలిష్ఠంగా వున్నాయి. వాటి మొనలు కూడా లావుగా బండబారి వున్నాయి. నిక్క బొడుచుకుని వున్నాయి.

ఆమె నా దగ్గర కొచ్చింది. నా పాంటు, చొక్కా కేసి విచిత్రంగా చూసింది. అలాగే డెల్లా బట్టల కేసి కూడా విచిత్రంగా చూసింది.

దగ్గరగా వచ్చినప్పుడు ఆమె అవయవాల అందచందాలు పరీక్షగా చూశాను. నా వెనక్కి వెళ్ళి నిలబడింది. ముందు కొచ్చింది. చుట్టూ తిరిగింది.

అంతకుముందు అడవివైపు వెళ్ళిన మనుషులు పొడవు పాటి రకరకాల తీగలు పట్టుకొని వచ్చారు. నాయకుడు ఏదో చెప్పాడు. అక్కడున్న చెట్ల మొదళ్ళకు మమ్మల్నిద్దరినీ కట్టివేశారు.

(సశేషం)